# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-1 తేదిః 4.9.2014.

జర్నలిస్టుల సంక్షేమానికి, జర్నలిస్టుల వృత్తి నైపుణ్యం పెంచడం కోసం అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశించారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ప్రభుత్వ సలహదారు కెవి.రమణాచారి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ, సిఎంఒ ముఖ్య కార్యదర్శి ఎస్.నర్సింగ్‌రావు, సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ ఆర్‌వి.చంద్రవదన్‌లతో జర్నలిస్టుల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ త్వరలోనే తెలంగాణ ప్రెస్ అకాడమీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించుకొని విధి విధానాలు ఖరారు చేసుకోవాలని సూచించారు. ప్రెస్ అకాడమీ నామమాత్రంగా మిగిలపోవద్దని, చాలా క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు. తెలంగాణ జర్నలిస్టుల్లో వృత్తి నెపుణ్యం పెంచేందుకు, సాంకేతిక పరిజ్ఞానం కలిగేందుకు అవసరమయిన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. పత్రికలు, ఛానళ్లలో ఇంకా ఆంధ్రా ధోరణి కనిపిస్తోందని, ఈ విషయంలో ప్రెస్ అకాడమీ చొరవ చూపించి మార్పు తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రెస్ అకాడమీ నిర్వహణకు నిధుల కొరత రానివ్వమని, అవసరమైన నిధులు పూర్తి స్థాయిలో వెంటనే విడుదల చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

జర్నలిస్టుల సంక్షేమానికి మానిఫెస్టోలో ఇచ్చిన హామిలను అమలు చేయడానికి ప్రభుత్వం చిత్త శుద్ధితో వుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. జర్నలిస్టుల సంక్షేమానికి 10 కోట్ల రూపాయల నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన జర్నలిస్టులందరికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం తరపున జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని చెప్పారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అన్ని వసతులతో కూడిన జర్నలిస్టు భవన్ హైదరాబాద్‌లో నిర్మిస్తామని చెప్పారు.

---

సిపిఆర్ఓ టూ సిఎం